విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 20, అక్టోబర్ 2024

మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో శివరామిరెడ్డి, లక్ష్మీ నరసింహ కాలనీలో మురికినీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఉరవకొండ ఎంపీడీవో రవిప్రసాద్ తెలిపారు. శనివారం వర్షపు నీరు మరియు మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను మండల స్థాయి అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి నీరు నిల్వ ఉండటంవల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తక్షణమే ఉపాధి హామీ నిధులతో మురికి నీరు నీలో ఉన్న ప్రదేశాలను పూడ్చివేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ డివిజనల్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి, ఉరవకొండ కార్యదర్శి గౌస్ సాహెబ్, మండల ఇంజనీర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-అనంతపురం: విధినిర్వహణలో వివిధ కారణాలతో మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబ సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని అదనపు ఎస్పీ అడ్మిన్ డివి రమణమూర్తి అన్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబ సభ్యులతో అదనపు ఎస్పీ అడ్మిన్ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన ప్రయోజనాలు, అర్హులైన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల గురించి, కుటుంబ స్థితి గతులు, బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదనపు ఎస్పీ మట్లాడుతూ మృతి చెందిన పోలీసు కుటుంబాల సమస్యలను తెలుసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. వారి కుటుంబ యోగక్షేమాలు అడిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సిబ్బంది సంక్షేమం కోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మృతి చెందిన సిబ్బంది కుటుంబాలతో సమన్వయం చేసుకుని వారి సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సిఐలు ధరణీకిశోర్, క్రాంతి కుమార్, ఆర్ఐ మధు, ఆర్ఎస్ఐ రమేష్ నాయక్, జిల్లా పోలీసు పరిపాలన కార్యాలయం ఏఓ శంకర్, సూపరింటెండెంట్లు ప్రసాద్, సావిత్రమ్మ, సిబ్బంది, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

మహేశ్వరి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌పై చర్యలు తీసుకుని సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు అరుణ్ రషీద్ పేర్కొన్నారు. శనివారం మండల విద్యాశాఖ రెండవ అధికారి రమాదేవికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్ రషీద్ మాట్లాడుతూ ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా విద్యాశాఖ అధికారులు అనుమతి లేకుండా పంచాయతీ మురికి కాలువపై ఐదు అంతస్తులు అక్రమంగా స్కూల్ భవనం నిర్మించారని ఇది ప్రమాదకరంగా ఉందని తెలిపారు. ప్రమాదం జరగక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్ప పాఠశాల యాజమాన్యంతో కుమ్మక్కై విద్యార్థుల భద్రతకు తిలోధకాలిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు భద్రత లేని పాఠశాలను సందర్శించి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సురేష్, సహాయ కార్యదర్శి నవీన్ కుమార్, ఉరవకొండ పట్టణ కార్యదర్శి కరుణాకర్ పట్టణ అధ్యక్షులు రాజేష్ పట్టణ సహాయ కార్యదర్శి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా చెన్నారాయుడు

విశాలాంధ్ర-ఉరవకొండ: సిపిఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం ఉరవకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా బిఎం చెన్నారాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని జిల్లా కార్యదర్శి విడుదల చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షులుగా గోవిందప్ప, అధ్యక్షులు మల్ల రాయుడు, ప్రధాన కార్యదర్శిగా చెన్న రాయుడు సహాయ కార్యదర్శి హనుమంతప్ప, ఉపాధ్యక్షులుగా కె.ఎర్రి స్వామి వనజమ్మ, ఎర్రి స్వామి, కార్యవర్గ సభ్యు లుగా శ్రీనివాసులు, నారాయణస్వామి, భీమక్క, జ్యోతి వన్నూరమ్మ తదితరులు ఎన్నికైనట్లు వారు తెలిపారు.

అసంపూర్తిగా ఉన్న భవనాలను పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-ఆత్మకూరు: మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో అసంపూర్తిగా ఉన్న గ్రామ సచివాలయ భవనాన్ని ఎంపీడీవో లక్ష్మీ నరసింహ శనివారం పరిశీలించారు. మండల స్థాయిలో 15 గ్రామ సచివాలయం నిర్మాణం చేపట్టగా ఇప్పటివరకు 11 భవనాలు పూర్తి అయ్యాయి. మరో నాలుగు గ్రామాలలో సచివాలయాలు నిర్మాణ స్థాయిలోనే ఆగిపోయి ఉన్నాయి. వాటిని మండల టిడిపి నాయకులతో కలిసి ఎంపీడీవో శనివారం పరిశీలించారు. డిసెంబర్‌లోగా వాటి నిర్మాణం పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో పాము కలకలం

విశాలాంధ్ర- శింగనమల: మండల పరిధిలోని తరిమెల ప్రభుత్వ ఆసు పత్రి ఆవరణంలో చుట్టూ పిచ్చి మొక్కలు, గడ్డి ఏపుగా పెరగడంతో అందులో విషసర్పాలు, తేళ్లు, క్రిమి కీటకాలు, అధికంగా ఉన్నందున అందులోనుంచి ఆసుపత్రిలోకి పామువచ్చి కలకలం సృష్టించింది, సిబ్బంది అప్రమత్తమై పాముని కట్టెలతో చంపేశారు. ఆస్పత్రి ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను గడ్డిని తొలగించి శుభ్రం చేయాలని రోగులు కోరుతున్నారు.

హాస్టల్ తనిఖీ చేసిన సివిల్ జడ్జీ..

విశాలాంధ్ర-పామిడి: పామిడి ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాన్ని గుత్తి సీనియర్ సివిల్ జడ్జ్ ఎం.కాశీ విశ్వనాథ చారి ఆకస్మిక తనిఖీ చేశారు. పిల్లల హాస్టల్లో ఉన్న వంటగదులను, వసతి గదులను, బాత్రూంలను పరిశీలించారు. హాస్టల్ ఉన్న వార్డెన్ ఆదినారాయణ తో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పిల్లలకు అందవలసిన సంక్షేమాలు అన్ని అందుతున్నాయా? లేదా అని అడిగి తెలుసుకున్నారు.ప ిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఒక అర్జీ రూపంలో గుత్తి కోర్టు యందు ఉన్న మండల న్యాయ సేవా సమితి యందు ఫిర్యాదు చేసిన తక్షణమే సహాయక చర్యలు తీసుకుందుమని తెలిపారు. ప్యానల్ అడ్వకేట్ వీసీ గంగాధర్ కుమార్, టైపిస్ట్ ఎస్.సాదిక్‌వలి హాస్టల్ వార్డెన్, ఆది నారాయణ, పారా లీగల్ వాలంటరీ ఇస్మాయిల్, పాల్గొనడం జరిగినది.

రూపకల్పనలో ఐస్టీ స్ఫూర్తిదాయకం..

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: సాంకేతిక నిపుణుల రూపకల్పనలో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని జోహార్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఈశ్వర్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ప్రొ.బి ఈశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం ఐఎస్టీఈ విద్యార్థి చాప్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు ఇంజనీరింగ్ పరిష్కార మార్గాలను చూపుతూ, భావితరాలకు బాసటగా నిలుస్తూ ఉందన్నారు. సాంకేతిక విజ్ఞానాన్ని నిరంతరం అన్వేషణ, పరిశోధాత్మక, పారిశ్రామిక పోటీ తత్వానికి తగ్గట్టుగా విద్యార్థుల నైపుణ్యాలను అందిపుచ్చుకునేందుకు వేదికగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎస్టి ఈ కోఆర్డినేటర్ డా.శ్రీదివ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

25న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా..

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈ నెల 25న మండల పరిధిలో చిన్న ముష్టూరు గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏపీ ఎస్ఎస్ డిసి ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అశ్రఫ్ అలీ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రతాప్ రెడ్డి తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ముాటూత్ గ్రూప్, టాటా ఎలక్ట్రానిక్స్ కోజెంట్ ఈ సర్వీసెస్ లాంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇంటర్, ఐటీఐ నుంచి పీజీ వరకు చదువుకున్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జాబ్ మేళా కి సంభందించిన వివరాలకు కళాశాల హెడ్ ఆఫ్ సెక్షన్ సురేష్ బాబుని, ఏపీఎస్ఎస్‌డిసి కోఆర్డినేటర్ జయలక్ష్మి, అనిల సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 7013800115 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చు అన్నారు.

ఈ నెల 26న అఖిల భారత యువజన సమైక్య మహాసభలు

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలో ఈ పుల 26న జిల్లాల రాష్ట్రస్థాయి సామాజిక మాధ్యం సదస్సు. ఈ నెల 24, 25 సిపిఐ కార్యాలయంలో 26 జిల్లాల ఏఐవైఎఫ్ నాయకులతో నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా గుంతకల్ పట్టణం స్థానిక వీటి పకీరప్ప భవనంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీకృష్ణ అధ్యక్షతన సిపిఐ, ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.వీరభద్ర స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏఐవైఎఫ్ సోషల్ మీడియా సామాజిక అవగాహన సదస్సు ఈ నెల 24, 25 తేదీల్లో గుంతకల్ పట్టణం స్థానిక వీటి పక్కిర భవనంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి 26 జిల్లాల నాయకత్వం హాజరవుతున్నారన్నారు. బెట్టింగ్ యాప్స్ వలన లక్షల మంది యువత క్రికెట్ రమ్మి ఇతర ఆటలకు బెట్టింగ్లు పెట్టి ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఆత్మహత్యలు పాల్పడుతు న్నారన్నారు. లివింగ్ యాప్ పేరుతో యువతను ప్రధానంగా ఆకర్షించి వీడియోకాలలో రికార్డ్ చేసుకుని బ్లాక్ మెయిల్ చేస్తూ లక్షలాది రూపాయలు ఘరానా మోసగాళ్ల ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారని తెలిపారు. సోషల్ మీడియాని ప్రజలు కంటెంట్ వెబ్ ప్రాసెసింగ్ సెల్ఫీ రన్నింగ్ అవగాహన కలిగించే విధంగా ఈనెల జరగబోయే 24 25 వర్క్ షాప్ ఉపయోగపడుతుందని దీనికి విద్యార్థులు యువకులు విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఈశ్వరయ్య, ప్రజానాట్య మండలి నాయకులు పుల్లయ్య ప్రసాద్ ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట్ నాయక్, ఏఐవైఎఫ్ నాయకులు నందు, సాయి పాల్గొన్నారు.

విద్యార్థుల బస్ పాస్‌కు శాపంగా మారిన ఆధార్ వేరిపికేషన్



విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల నుండి విద్యను అభ్యసించడానికి వివిధ దూర ప్రాంతాల నుండి పాఠశాలలకు కళాశాలలకు వెళ్లడానికి విద్యార్థులకీ బస్‌లో ప్రయాణించాలంటే బసు పాస్ తప్పనిసరిగా ఉండాలి. విద్యార్థులు ఆర్టీసీ బస్టాండ్‌కి వెళ్లి అక్కడ ఉన్నే బస్‌పాస్ కౌంటర్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటాది. ఈ నేపథ్యంలో విద్యార్థులు బస్ పాస్ కేంద్రానికి వెళ్తా ఉంటే జిల్లాలలో చాలా నియోజకవర్గ కేంద్రాలలో బస్సు పాస్ కట్టించుకునే సిబ్బంది అక్కడ ఉండడం లేదు దానివల్ల విద్యార్థులు గంటల తరబడి వేచి ఉండడం ఉందని, బస్సు పాస్ కౌంటర్ సిబ్బంది సమయానికి వచ్చి విద్యార్థులకు అంటంకం కలగకుండా చూడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంత రాయుడు కోరారు. కొత్తగా బస్ పాస్ చేసుకోవాలంటే కొత్తగా అమలోకి వచ్చిన ఆధార్ వెరిఫికేషన్ చేయించుకోవాలంటే జిల్లాలోని చాలా నియోజకవర్గ కేంద్రాలలో బస్సు పాస్ కౌంటర్ ఒక చోట ఆధార్ వెరిఫికేషన్ సెంటర్ మరొకచోట ఉండడం జరుగుతోందని, సుమారు రెండు నుంచి మూడు కిలోమీటర్లు లో ఉండడం వల్ల విద్యార్థులు అక్కడికి వెళ్లి ఆధార్ వెరిఫికేషన్ చేయించుకోవాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బస్ పాస్ కౌంటర్ దగ్గరే ఆధార్ వెరిఫికేషన్ కూడా ఏర్పాటు చేయాలని అనంతపురం జిల్లా రీజనల్ మేనేజర్ లేకపోవడంతో డిప్యూటీ సిటిఎం శ్రీలక్ష్మీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర అధ్యక్షులు మంజునాథ్, నగర కోశాధికారి నాని, నగర నాయకులు జాన్ మహమ్మద్ పాల్గొన్నారు.

చినుకు పడిందంటే చిత్తడి.. చిత్తడే..

విశాలాంధ్ర - శెట్టూరు: గ్రామీణ ప్రాంతంలో అపరిశుభ్రత నెలకొంది మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ ప్రధాన వీధిలో బురద నిండి పోయింది. చినుకు పడితే చిత్తడిగా కాలనీ రోడ్లన్నీ రోడ్డుపైన నీళ్ల నిలవడం చుట్టుపక్కల కంపు వాతావరణం ఏర్పడింది. పంచాయతీలో అధికారులు పర్యవేక్షణ కరువైంది. వారాలు తరబడి చెత్త పేరుకుపోయి రోడ్డుపైన నీలు నిలవడంతో దీంతో ప్రజలు దోమల బెడద దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో పారిశుద్ధం పడకేయడంతో గ్రామాల్లో చెత్తగుట్టల గుట్టలుగా మారి దోమలకు ఆవాస్యంగా మారుతున్నాయి. దీంతో మండలంలోని అన్ని గ్రామపంచాయతీ అనారోగ్యానికి గురవుతున్నారు. వీధిలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల మురుగునీరు రోడ్డుపై నిలవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డుపై ప్రతి గ్రామంలో దాదాపుగా కొన్ని రోజుల నుంచి ఫాగింగ్ చేసిన పాపను పోలేదు. దోమలతో జ్వరాలు, అంటువ్యాధులతో ప్రవళిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతి గ్రామంలో కూడా పాగింగ్ చేపించాలని ప్రజలు కోరుతున్నారు.

వైద్య విద్యార్థి మృతికి నివాళ్లర్పించిన రాష్ట్ర మంత్రి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మాజీ సర్పంచ్ నర్రా సుజాత, రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నర్రా కేశన్న దంపతుల కుమారుడు వైద్య విద్యార్థి అయిన నర్రా చైతన్య (23) శుక్రవారం బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన భౌతిక కాయాన్ని ఉరవకొండకు తీసుకొచ్చారు. శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి అండగా నిలుస్తామని మంత్రి భరోసానిచ్చారు.

వైద్య విద్యార్థి చైతన్యకు పలువురు నివాళులు: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైద్య విద్యార్థి నర్ర చైతన్యకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి, అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి ఉరవకొండ జడ్పిటిసి సభ్యులు ఏసీ పార్వతమ్మ, మాజీ ఎంపీపీ ఏసి ఎర్రి స్వామి వీరితో పాటు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు శనివారం ఉరవకొండలో భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. విద్యార్థి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

భారీగా కరెంటు కోతలు.. అలమటిస్తున్న ప్రజలు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్‌లో వేలాపాల లేకుండా కరెంటు పోవడంతో ప్రజల రాత్రిలు నిద్రలేని రాతలు గడుపుతున్నారు. శనివారం ఉదయం నుండి కరెంట్ భారిగా కోతలు విధిస్తున్నారు. గత వారం నుండి రాత్రిపూట కాక పగలు, కరెంటు కోతలు విధిస్తున్నారు. ఈ కరెంటు కోతలు వల్ల కరెంటు మీదే ఆధారపడి జీవన్ సాగిస్తున్న టైలర్లు వెల్డర్లు వివిధ చేతి వృత్తిదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కరెంటు లేక ఇళ్లల్లో చిన్న పిల్లలు కరెంటులతో ఫ్యాన్ లేకపోవడంతో చిన్న పిల్లలు బాధలు పడుతున్నారు. కరెంటు నమ్ముకుని ఉన్న చిన్న వ్యాపారస్తులు వారి బాధలు ఇంకా చెప్పాల్సిన పనిలేదు. విషయం శనివారం రాత్రి విద్యుత్ కార్యాలయం దగ్గర ప్రజలు వెళ్లి లైన్ మెన్, కరెంట్ ఏఇ నాయక్ అడుగగా సరైన సమాధానం చెప్పడంతో ఎవరైనా ఫోన్ చేసిన సమాధానం లేదు. నెలకి కరెంట్ బిల్లు కరెక్టుగా కట్టలేకపోతే ఇంటి కనెక్షన్ కట్ చేస్తున్నారు. ఇలా కరెంటు కోతలు చీటికిమాటికి కరెంటు చేస్తే కట్ చేస్తే ఇంకా ఎలా అని ప్రజలు విద్యుత్తు కరెంటు వారిని ప్రశ్నిస్తున్నారు. ప్రజలు ఎంత అరిచిన ఎంత మొత్తుకున్న దున్నపోతు మీద వాన కురిసినట్లు ఉన్నది అని ప్రజలు చెబుతున్నారు. ఏ ఈ కూడా విధులకు సరిగా హాజరు కావడం లేదని తనకు బుద్ధి కలిగినప్పుడు కనేకల్ కరెంట్ ఆఫీస్ కు వస్తుంటారు పోతుంటారని ప్రజలు ముఖ్యంగా ఆరోపిస్తున్నారు.

ప్రజల ఆకాంక్షలకి అనుగుణంగా పని చేయాలి

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో శనివారం జడ్పి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్ఓ కొండయ్య, జిల్లా పరిషత్ ఇంచార్జ్ సీఈవో వెంకటసుబ్బయ్య, ఉమ్మడి జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ మీ గ్రామ, మండల స్థాయిలో ఉన్నటువంటి ప్రజల సమస్యల పై ప్రశ్నించేందుకు ప్రజలు మనల్ని నమ్మి ఓట్లు వేసి గెలిపించినందుకు వాళ్ళ ఆకాంక్షలకి అనుగుణంగా మనం నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో రాజకీయ విభేదాలు పక్కనపెట్టి అభివృద్ధి కోసం, ప్రజలకు రాజ్యాంగబద్ధంగా లభించాల్సిన హక్కుల కోసం, సంక్షేమం కోసం అందరి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాభివృద్ధి, గ్రామాభివృద్ధి చేసుకునే విధంగా ముందుకు సాగాలన్నారు.

భూ సమస్యలపై గ్రామసభ

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని గంగాదేవిపల్లి గ్రామపంచాయతీలోని పులి పొద్దుటూరు గ్రామంలో శనివారం మండల సర్వే రామ్మోహన్ ఆధ్వర్యంలో భూ సమస్యలపై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహసిల్దార్ రజాక్‌వలి ఆదేశాల మేరకు తాడిపత్రి మండలంలోని భూ రీసర్వే పూర్తయిన గ్రామాలలో ఇంకా ఏవైనా భూ సమస్యలు ఉంటే వాటిని పరిష్కారం చేయడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. భూ సమస్యలు ఉన్న యెడల రైతులు అర్జీల రూపంలో గ్రామ సభలలో ఇవ్వవచ్చు అన్నారు. కావున ప్రతి రైతు భూ రీ సర్వే పూర్తయిన గ్రామాలలో మండల వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, ప్రతి రైతు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ గ్రామ సభలో వీఆర్వో అకులప్ప సచివాలయ సర్వేర్ సత్యేష్ రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో ఆయుష్మాన్ భవపై అవగాహన

విశాలాంధ్ర-గుత్తి: పట్టణ ప్రభుత్వ వైద్యశాలలో శనివారం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎల్లప్ప ఆధ్వర్యంలో రోగులకు ఆయుష్మాన్ భవపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎల్లప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ప్రస్తుతం గర్భిణీ, ప్రసవ సంబంధిత, చిన్న పిల్లలకు, శస్త్ర చికిత్సకు, చెవి, ముక్కు గొంతు, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన రోగులకు స్పెషలిస్ట్ చే వైద్య సదుపాయం కలదని,ఈ ఆయుష్మాన్ భవ పథకాన్ని రోగులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ పరమేశ్వర్, ప్రభుత్వ వైద్యులు పాల్గొన్నారు.

పేదలకు అండగా దండు శ్రీను..

విశాలాంధ్ర-శింగనమల: యువతులకు వివాహాలు చేయలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్న పేదలకు ఆపన్న హస్తం అందిస్తూ తాను తోడుగా ఉంటానంటూ వివాహానికి రూ.10 వేల సాయం అందజేస్తూ పేదలకు తోడుగా నిలుస్తున్నాడుతెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు. శింగనమల మండలం కల్లుమడి గ్రామంలో నివాసముంటున్న దాసరికేశమ్మ దాసరి గోవిందు కుమార్తె మునిలక్ష్మీ వివాహనికి రూ.10 వేల ఆర్థిక సహాయన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మినారాయణ, ఓబుళపతి, నారాయణస్వామి, దండు రాము, మల్లేశు, వెంకటేష్, గోవిందు, నాగరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండుగ ముచ్చట్లు

పామిడి : మండల పరిధిలోని ఎదురూరు,జి కొట్టాల, పాల్యం తండా పంచాయతీలకు సంబంధించి శనివారం పల్లె వండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రూ.55 లక్షల ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించే వివిధ అభివృద్ధి పనులు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.తేజోత్స్న, ఈఓఆర్డి కృష్ణ కుమార్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వజ్రకరూరు: కొనకొండ్ల గ్రామంలో రూ.65 లక్షల వ్యయంతో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించబోతున్న సీసీ రోడ్ల పనులకు శనివారం ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందిరమ్మ, మండల ఇంజనీర్ మణి భూషణ్, ఎంపీటీసీలు పాపన్న, ముద్దయ్య, మునయ్య, తదితరులు పాల్గొన్నారు.

యాడికి: మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో ఎంపీడీఓ వీర్రాజు, ఈఓఆర్డి శశికల ఆధ్వర్యంలో 'పల్లె వండుగ' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య హాజరై పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీర్రాజు, ఈఓఆర్డి శశికళ, ఏపీవో రమేష్, తెలుగు యువత జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పరిమి చరణ్, నెట్టికంటయ్య, రంగస్వామి,శరభా రెడ్డి, నగురూరు నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని ఎంపీడీఓ బి. విజయలక్ష్మి, తహశీల్దార్ పి.విజయ కుమారి అన్నారు. పల్లె పండుగ కార్యక్రమాన్ని శనివారం మైనారిటీ కాలనీ, ప్రసన్నాయపల్లి గ్రామాల్లో మండల కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచులు సాకే తిరుపాలు, శశికళతో కలిసి అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా సిమెంటు రోడ్ల పనులు, గోకులం షెడ్లు, సీసీ రోడ్లు, ఫారంపాండ్లు, పండ్ల తోటల పెంపకం 173.31లక్షలు, 124.66లక్షల పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఏపీఓ సావిత్రి, టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు, నాయకులు సాకే నారాయణస్వామి, జూటూరు రామకృష్ణ, జయరాముడు, కేశవ, శ్రీరాములు, ఆదెప్ప, ధనుంజయ, ప్రవీణ్, గేట్ సత్తి, పామల్ల కొండప్ప, ఫీల్డ్ అసిస్టెంట్లు తలారి శివ, వినోద్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శింగనమల: మండల పరిధిలోని శివపురం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ.6 లక్షల ఖర్చుతోసీసీ రోడ్ల నిర్మాణానికి శింగనమల ఎంపీడీవో నిర్మల కుమారి, టిడిపి నాయకులు బండమీదపల్లి కాయల రమణ యాదవ్‌లు భూమి పూజనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రిస్వామి యాదవ్, జయరాం యాదవ్, నెట్టికంటి, రామన్న యాదవ్, వెంకటరమణ యాదవ్, చెన్నయ్య డీలర్, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

బెలుగుప్ప: దుద్దేగుంట గ్రామంలో రెండు సీసీ రోడ్లు రూ.18 లక్షల విలువ పనులు, అనిమిరెడ్డిపల్లి సిసి రోడ్లు 1 వాటి విలువ రూ.8 లక్షలు, కోనాపురం ఒకటి సీసీ రోడ్డు వాటి విలువ రూ.2.60 కాలపల్లి గ్రామంలో మూడు సీసీ రోడ్లు వాటి విలువ రూ.15 లక్షలు ఈ గ్రామంలో ఈ పనులకు శంకుస్థాపన చేయడమైనది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో టి.లక్ష్మీనారాయణ, పిఆర్ ఇంజనీర్ వరశురాం, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సూర్యప్రకాష్, దుద్దేకుంట తిమ్మప్ప చౌదరి, గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

శభాష్.. మీ పనితనానికి అభినందనలు

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రతినిత్యం ప్రమాదాలకు గురి అవుతున్న విషయాన్ని ఆ గ్రామ యువకులు గుర్తించి నేడుస్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. బ్రహ్మసముద్రం నుంచి కళ్యాణదుర్గం చెట్టూరు కువెళ్లే దారిలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసిన యువతకుఆ గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు చేయని పని యువకులు చేయడం ఎంతో శుభ పరిణామం అన్నారు.

ఘనంగా సద్వాణి, త్రిభాషా వాణి పుస్తకావిష్కరణ



విశాలాంధ్ర-అనంతపురం: అనంత సంస్కృత ఉపాధ్యాయులు సుపరిచితులు అధ్యాపకులు, అనేక ధార్మిక సంస్థలలో వ్యాఖ్యాత అయిన డా.పిపివిడి నాగ త్రిశూల పాణి ప్రథమ సంవత్సరిక సమారాధనను పురస్కరించుకొని శనివారం స్థానిక అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిభాషా వాణి సంస్మరణ సంచిక, ప్రామాణికులైన ప్రాచీనుల బోధనలను కొన్నింటిని తనవైన విశ్లేషణ చాతుర్యముతో ధ్రువీకరించి కొన్ని వైయక్తిక సామాజిక నైతిక సూత్రాలను సద్వాణి వ్యాస సంపుట పుస్తకాలను జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య జీఎస్ ఆర్ కృష్ణ మూర్తి, ఆచార్య శలాక రఘునాథ శర్మ స్థానిక అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ప్రాచార్యులుగా చేసినవారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు ఓరియంటల్ కళాశాల కరస్పాండెంట్ గా ఉన్నాదోర్భల ప్రభాకర్ శర్మ ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల కార్యదర్శిడాక్టర్ కే నిర్మలమ్మ, కళాశాల అధ్యక్షులు పివి రమణారెడ్డి పుస్తకాలను ఆవిష్కరించడం జరిగింది. డా.ప్రఫుల్ల కాశీ విశ్వనాథ శర్మ డా.ఆశావాది సుధామ వంశీ డా. నగరూరు రసూల్ సుధాకర్ శారద శ్రీధర్ మూర్తి, డా.శ్యామ సుందర శాస్త్రి, లక్కవరం సుధాకర్, వివేకానంద యోగా కేంద్రం అధ్యక్షుడు ఎం రాజశేఖర్ రెడ్డి, దివాకర్, కుటుంబ సభ్యులు సుశ్రుత శ్రీవల్లి సుషమ, కావ్యశ్రీ, పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 20, అక్టోబర్ 2024

గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కైవసం చేసుకున్న తుమ్మల సోమశేఖర్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటలో ఉషోదయ స్కూల్లో టీచర్గా పనిచేస్తున్న తుమ్మల సోమశేఖర్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ ఉషోదయ స్కూల్లో టీచర్గా విధులు నిర్వర్తిస్తున్నారని, ఇందులో భాగంగా తనకు నాట్యంలో మంచి ప్రతిభ ఉన్నందున విద్యార్థులకు నేర్పడం జరుగుతుందన్నారు. ఇందులో భాగం గానే పలు సాంస్కృతిక కార్యక్రమాలలో కూచిపూడి భరతనాట్యం ప్రదర్శనలు ఇస్తూ అనేకమంది గొప్ప వ్యక్తులచే ప్రశంసలు, అభినందనలు కూడా పొందడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇటీవల జరిగిన దసరా ఉత్సవాలలో అరుణాచలేశ్వరునికి నృత్యాంజలి తెలుపుతూ, నాట్యం చేసుకుంటూ, గిరి ప్రదర్శన కూడా చేయడం జరిగిందన్నారు. తదుపరి లేపాక్షిలో దసరా ఉత్సవాలలో పలు కార్యక్రమాలను నిర్వహించి అప్పటి కలెక్టర్ ద్వారా అభినందనలు పొందడం తన అదృష్టమని తెలిపారు. తదుపరి గచ్చిబౌలి స్టేడియంలో తాను గిన్నిస్ వరల్డ్ రికార్డును కైవసం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ రికార్డు నాట్య నృత్యాంజలికు అంకితం ఇస్తున్నానని తెలిపారు. తదుపరి పట్టణంలోని కళాకారులు, ఉషోదయ కరస్పాండెంట్ జాన్ బాషా, పాఠశాల ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది సోమశేఖర్కు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

కుంచించుకు పోతున్న నది స్వరూపాలు

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల పరిధిలోని కుశావతి చిత్రావతి నదులలో ఇష్టారాజ్యముగా ఇసుకను త్రవ్వేస్తుండడంతో ఆ నదుల స్వరూపాలే కోల్పోతున్నాయి. ఇదే అదునుగా పలువురు ఇసుక రవాణాలో జోరుగా వసూల దందా కొనసాగిస్తున్నారు. స్థానికంగా ఉన్న కొంతమంది నదుల తీం ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకొని ఇక్కడ నుంచి ఇసుకను తరలిస్తే తమకు కుప్పం రూపంలో ఎద్దుల బండికి రూ.200, అదే ట్రాక్టర్ లోడ్ కైతే రూ.500 చెల్లించాల్సిందేనని తిష్ట వేసి కూర్చొని వసూలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ నదులు గ్రామాలకు సమీపంలో ఉండడంతో కొందరు అవకాశవాదులు ఇదే అదునుగా పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారని వినికిడి. ఇకపోతే పలువురు పెద్ద ఎత్తున ఇసుకను డంపు చేసి అధికార పార్టీ అండదండలతో కర్ణాటక రాష్ట్రానికి ఇసుకను తరలించి రూ.లక్షల్లో గడుస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇంత జరుగుతున్న సత్వర చర్యలు అధికారులు తీసుకోకపోతే నది స్వరూపాలు కనుమరుగైపోయే అవకాశం పొంచి ఉన్నాయి. మీటర్ల లో ఉన్న నదీ స్వరూపాలు ఇసుక తరలించడంతో అడుగులలో లెక్కించాల్సి వస్తుందేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇది ఇలాగే కొనసాగితే రాను రాను ఆ నదుల స్వరూపాలు కనబడకుండా పోయి ఎక్కడ నదులు అంటూ దీపం పెట్టి వెతకాల్సి వస్తుందని మేధావులు చర్చించుకుంటున్నారు.

కిక్కెక్కించని కొత్త మద్యం...

- కర్ణాటకకు వెళ్తున్న మద్యం బాబులు

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు నాణ్యమైన మద్యం పాలసీ అందిస్తామని చెప్పిన మాట ప్రకారం హామీ నిలబెట్టుకోవడానికి కొత్త మద్యం పాలసీ ఇటీవల ప్రవేశపెట్టారు. అయితే కొత్త మద్యం పాలసీలో కిక్కు ఎక్కడం లేదని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. దీంతో వారు కర్ణాటక రాష్ట్రానికి తరలిపోతున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా మద్యం షాపులు ఏర్పాటు చేసుకున్న వారు వ్యాపారాలు లేక వెలవెల బోతున్నారు. ధరలలో పెద్దగా తేడా లేదు. అందులోనూ మద్యంలో కిక్కు ఎక్కడం లేదంటూ మద్యం బాబులు లబోదిబోమంటున్నారు. కొత్త మద్యం పాలసీ ఎప్పుడు అమలు అవుతుంది అంటూ గత రెండు నెలలుగా ఎదురుచూసిన మద్యం బాబులకు నిరాశే ఎదురైనది. కూటమి ప్రభుత్వం రూ 99 కె క్వాటర్ బాటిల్ అంటూ కొత్త మద్యం పాలసీ తెచ్చిన ఆ ఉసే లేకుండా పోయిందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ మద్యం ధరల్లో గతంలో కన్నా పెద్ద వ్యత్యాసం లేదంటున్నారు. మద్యం ప్రియులు, ఏది ఏమైనాప్పటికీ మద్యం ప్రియులపై కూటమి ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే.

పల్లె పండుగ ముచ్చట్లు

గుడిబండ: మండలం పరిధిలోని కొంకల్లు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ఎస్ గుండ్లు ఎస్.రాయపురం గ్రామాలలో పల్లె పండుగను నిర్వహించారు. మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, పాల్గొని, అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఎంపీడీవో గంగాధర్, ఈఓఆర్డి నాగరాజు నాయక్, పంచాయతీ కార్య దర్శి ప్రకాష్, హరీష్, ఏపీడి లక్ష్మీనారాయణ, ఏపీవో భార్గవి, ఈసి లక్ష్మీ నాయక్, సర్పంచులు కవిత ఓబన్న, యశోదమ్మ, టెక్నికల్ అసిస్టెంట్ పవిత్ర,,ఫీల్డ్ అసిస్టెంట్లు గోవిందప్ప, నటరాజ్, టీడీపీ నాయకులు రామాంజనేయులు, నాగేంద్రప్ప, రామతమన్న, శ్రీరామప్ప, పాల్గొన్నారు.

హిందూపురం: కిరికెరా-1 పంచాయితీ ఐటిఐ కాలనీ నందు శనివారం ఘనంగా పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాభివృద్ధి కోసం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్లు మంజూరు అయినందున కిరికెర సర్పంచ్ భాగ్యమ్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరస్వతమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ రాము, కిరికెర పంచాయతి సెక్రటరీ ఇబ్రహీం, అంజి, ప్రకాష్, నరేష్, అశోక్, సూరి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం శనివారం ఉదయం మైదుగోళం గ్రామంలో సర్పంచ్ రామచంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరసింహమూర్తి ఈఓ ఆర్డి ఆనంద్ పంచాయతీ సెక్రెటరీ నాగరాజు కలిసి ప్రధాన రహదారి నుండి మైదుగోళం గ్రామంలో పలికి బీటీ రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు.

చిలమత్తూర్ రూరల్: వీరాపురం గ్రామపంచాయతీ లక్ష్మీపురంలో రోడ్డు నిర్మాణంకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ రంగారెడ్డి ఎంపీడీవో రమణమూర్తి, నందీశప్ప, బేకరీ గంగాధర్ రఘు చెన్నమ్మ ,నంజిరెడ్డి, గంగిరెడ్డి, శంకరెడ్డి, ఆదిరెడ్డి, లక్ష్మీదేవి ఐటిడిపి ఆది, గంగాధరప్ప నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్తో సత్వర న్యాయం : జడ్జీ

విశాలాంధ్ర - హిందూపురం: లోక్ అదాలత్లో కేసు లను పరిష్కరించుకోవడం ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ తెలిపారు. శనివారం స్థానిక అదనపు జిల్లా జడ్జి కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ సందర్భంగా బాధితుల నుండి సమస్యలను వినతుల రూపంలో స్వీకరించారు. ఈ విధంగా పలు కేసులకు సంబంధించి ఇరు వర్గాలతో చర్చించి కేసుల పరిష్కారం కోసం సూచనలు చేశారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలను సంబంధిత అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా లోక్ అదాలత్ కు వచ్చే అధికారులు ఆ కేసుకు సంబంధించి సమగ్ర సమాచారంతో హాజరు కావాలన్నారు. కాగా స్థానిక రైల్వే రోడ్డు విస్తరణలో భాగంగా మున్సిపల్ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, పరిహారం చెల్లించకుండా హైకోర్టులో కేసు పెండింగ్ ఉండగా తమ వాణిజ్య దుకాణాలను ఆక్రమణల పేరిట తొలగిస్తున్నారని లోక్ అదాలత్లో పలువురు వ్యాపారులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి తోడు.... చెత్తకుప్ప చూడు

- అధికారులు దూరం, వీధుల్లో ఘోరం
- దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు

విశాలాంధ్ర-కదిరి: అబ్బా బలే వాన, గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసింది. ఐతే శనివారం ఉదయానికే వీధుల్లో రోడ్లపైన చెత్త తెప్పలు దర్శన మిస్తున్నాయి. పట్టణంలో పలువీధుల్లో రోడ్లపై దుర్గంధం వెదజల్లుతుంది. చెడి పోయిన, కుళ్ళి పోయిన వస్తువులను పడ వేయడంతో దారిలో వెళ్ళేవారికి ఇళ్లల్లో ఉన్నవారికి దుర్వాసనలు వెదజల్లు తున్నాయి. ఇప్పటికే చాలా వరకు ప్రజలు జ్వరాల బారినపడి తీవ్ర అవస్థలు పలువురు వాపో తున్నారు. వర్షాకాలం ముగిసే వరకైనా మునిసిపాలిటీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు వీధుల్లో వెలసిన చెత్త కుప్పలను, ములుగు నీటిని తొలగించి, ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజలను వ్యాధుల బారిన పడకుండా కాపాడాలని పలువురు కోరుతున్నారు.

జయశ్రీకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపంలో శనివారం జరగాల్సిన చేనేత ఆత్మీయ సమావేశం అనివార్య కారణాతో రద్దు కావడం అన్న సమాచారం పట్ల చింతిస్తు న్నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నామాల శంకరయ్య, పట్టణ అధ్యక్షులు బండి వెంకటేష్ తెలిపారు. విలేకరులతో మాట్లాడుతూ భవిష్యత్తులో బీసీల అభివృద్ధి జరగాలి అంటే పట్టణంలోని సీనియర్ బిసి మహిళా నాయకురాలు అయిన జయశ్రీకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని తాము ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ని కోరుతున్నట్లు తెలిపారు. జయశ్రీ చేనేత పరిశ్రమలో ఎన్నో సేవలను కొనసాగించారని, జాతీయ చేనేత సంఘం నాయకురాలిగా గుర్తింపు పొందారన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జయశ్రీకి ఎమ్మెల్సీ పదవి వచ్చేలా కృషి చేయాలని తెలిపారు.

పంచాయతీ ఒప్పంద కార్మికుడు మృతి

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం నందు విద్యుత్ ఒప్పంద కార్మికుడిగా పని చేస్తున్న రియాజ్ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల మేరకు రియాజ్ గత 30 ఏళ్లుగా మేజర్ పంచాయతీ కార్యాలయం నందు ఒప్పంద కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. ఈ క్రమంలోనే గత నాలుగు రోజుల క్రితం స్థానిక వరగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు విద్యుత్ మరమ్మతులు కోసం వెళ్లి ప్రమాదవశాస్తు జారి పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో బెంగళూరు ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత: పంచాయతీ కార్మికుడు మృతి చెందడంతో సర్పంచ్ నాగలక్ష్మి రాజు సిబ్బందితో కలిసి తీవ్ర సంతాపాన్ని వ్యక్తపరిచి రూ.15 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.

క్రికెట్లో సత్తా చాటిన ధర్మవరం జట్టు తేజు దీపిక

విశాలాంధ్ర-ధర్మవరం: క్రికెట్లో ధర్మవరం జట్టు తేజు దీపిక సత్తా చాటడం జరిగిందని కోచ్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని గుట్ట కింద పల్లి లో గల ఆర్డిటి నిర్వహిస్తున్న రూరల్ క్రికెట్ లీగ్లో భాగంగా ధర్మవరంలో పెనుకొండ అండర్-16 అమ్మాయిలు జట్టు, ధర్మవరం అండర్-16 అమ్మాయిలు జట్టు క్రికెట్లో తలపడ్డాయి. ఇందులో టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన ధర్మవరం జట్టు 30 ఓవర్లలో 287/3 పరుగులు చేసింది. పెనుకొండ జట్టు 41/10 పరుగులు చేసిందన్నారు. ధర్మవరం జట్టులోని తేజు దీపిక 142 (103) పరుగులతో సత్తా చాటింది అని తెలిపారు. తదుపరి బ్యాటింగ్కి దిగిన పెనుకొండ జట్టు 16.4 ఓవర్లలో అలౌట్ అవడం జరిగిందన్నారు. ధర్మవరం జట్టు 246 పరుగుల తేడతో విజయం సాధించింది అని తెలిపారు. ధర్మవరం జట్టులోని చందన 3 వికెట్లు, బృంద 3 వికెట్లు చేశారన్నారు.

వానవోలులో పంట కోత ప్రయోగాలు

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని వానవోలు గ్రామ పంచాయతీ నందు వ్యవసాయ అధికారులు పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఇద్దరు రైతుల పొలాలలో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ పంట కోత ప్రయోగాలలో మండల వ్యవసాయ అధికారి బి.మునికృష్ణ, ఏఏఈఓ మల్లికార్జున, ఆర్ ఏస్ కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పులమతిలో రాష్ట్రస్థాయి స్కౌట్ పోటీలు

విశాలాంధ్ర-లేపాక్షి: మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో శనివారం రాష్ట్ర స్థాయి తృతీయ సోపాన్, రాజ్యాపురస్కార్ టెస్టింగ్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా తాళ్లను ఎలా ముడివేయాలి, వాటి ఉపయోగాలు, దిక్సూచి ఎలా ఉపయోగించాలి, ప్రథమ చికిత్స గురించి విద్యార్థులకు వివరించారు. పిల్లలకు తాళ్లల్లో ముడివేయడం వలన ఉపయోగాలు, ప్రమాదంలో ఉన్న పిల్లలను ఎలా కాపాడాలి, ప్రథమ చికిత్స ఏవిధంగా చేయాలి అనే అంశాలను లీడర్ ఆఫ్ ది కోర్సు ప్రసాద్, నాగరాజు తెలియజేసారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు 162 మంది విద్యార్థులు హాజరైయ్యారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు కరణం రమామణి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు. జిల్లా సెక్రెటరి గిరిధర్, స్కౌట్ మాస్టర్లు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ వితరణ..

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని హనుమంతనపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీకాంత్ రొళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థి తన కుమార్తె మోక్షిత పుట్టిన రోజు సందర్భగా పాఠశాలకు కంప్యూటర్ సిస్టమ్, సిపియు, మోనిటర్ మౌస్,కీబోర్డ్ లను వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రస్తుత సమాజంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండటం చాలా ముఖ్యమని తెలియజేశారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మహాదేవప్ప,పాఠశాల విద్యా అభివృద్ధి కమిటీ తరఫున పూర్వ విద్యార్థికి సన్మానం చేసివారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు చిరంజీవి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లుగా పరిష్కరించని రోడ్ల సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర- రామగిరి : కూటమి ప్రభుత్వం రాక ముందు గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంది, ఈ నాలుగు నెలల పాలనలో ఎలా ఉందో మీరు మార్పు గమనించాలని. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో బాగంగా శనివారం రామగిరి మండలంలోని గంగంపల్లి ఎస్టీ కాలనీలో రూ.20లక్షలు, రూ.48.50లక్షల జిల్లాపరిషత్ నిధులతో చేపట్టిన సిసి రోడ్లకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ గతంలో గ్రామాలకు రోడ్డు వేయాలని, ఎన్ని సార్లు విజ్ఞప్తులు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పైగా మేము మంజూరు చేయించిన రోడ్లు కూడా వేయనివ్వకుండా కమీషన్ల కోసం కాంట్రాక్టర్లను వెళ్లగొట్టారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాప్తాడు నియోజకవర్గానికి మాత్రమే రూ.25కోట్ల ఇచ్చారన్నారు. గ్రామాల్లో ఏ పనులు చేపట్టాలన్నది గ్రామస్థులే నిర్ణయించే విధంగా గ్రామసభలు నిర్వహించామన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఈ ప్రభుత్వం చేపట్టబోయే పనులు ఉంటాయన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రామ్మూర్తి నాయుడు, బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, కన్వీనర్ దాసరి సుధాకర్ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత లింగా శ్రీధర్ నాయుడు, ఎంపిటిసి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన జడ్పీటీసీ అనూష..

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ నందు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా మండలం జడ్పిటిసి అనూషకలిశారు. చిలమత్తూర్ మండలంలోని ప్రాథమిక వైద్య సేవలు గురించి ఆయన అడిగి తీసుకొన్నారు.

మొరాయించిన ఏపీఎస్ఆర్టీసీ బస్సు..

విశాలాంధ్ర-గుడిబండ: మడకశిర నుండి కర్ణాటక రాష్ట్రంలోని శిర పట్టణానికి ప్రతిరోజు ప్రయాణించే బస్సు గుడిబండ సమీపంలో మొరాయించింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులు మాట్లాడుతూ కండిషన్లోలేని బస్సులను తిప్పుతూ ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సబబని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి మంచి బస్సులను నడపాలని కోరారు.

ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నరసింహుడు..

విశాలాంధ్ర- తలుపుల: నూతన ఎస్సైగా నరసింహుడు శనివారం స్థానిక తలుపుల పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన కదిరి డివిజన్ పరిధిలో పలు మండలాల్లో ఎన్పి కుంట, గాండ్లపెంట, పని చేసిన అనుభవం ఉందని, ఇప్పుడు పట్నం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ తలుపులకు బదిలీపై వచ్చారు. ఎస్సై మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలుకు పాల్పడితే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా ఆన్లైన్ గేమ్లకు యువత దూరంగా ఉండాలని హెచ్చరించారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్తులు..

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని పీఎస్, పాళ్యం గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బిజెపి మండల అధ్యక్షుడు ఉమేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తాగునీటి సౌకర్యం కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దృష్టికి తీసుకెళ్లి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు తెలిపారు.

వైద్యుల కొరత తీర్చండి..

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యుల కొరత తీర్చాలని జెడ్పీ సమావేశంలో వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, కలెక్టర్ దృష్టికి ఎహెచ్ బాష తీసుకు వచ్చారు. గతంలో ఏడుగురు వైద్యులు ఉండే వారని ప్రస్తుతం ముగ్గురు ఉండగా ఇద్దరు డెప్యూటెషన్పై వచ్చి వెళుతున్నారని తెలిపారు. రెగ్యులర్గా గైనకాలజిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ లేరని చెప్పగా స్పందించిన మంత్రి సత్య కుమార్ డీఎంఅండ్ హెచ్ఓతో చర్చించి, వెంటనే వైద్యుల నియామకం చేపట్టాలని ఆదేశించారు.

వెల్ఫేర్ అసిస్టెంట్ను నియమించండి..

విశాలాంధ్ర-గుడిబండ: జమ్మలబండ గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ వెల్ఫేర్ అసిస్టెంట్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకొని డిజిటల్ అసిస్టెంట్ వెల్ఫేర్ అసిస్టెంట్ నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

శాంతి భద్రతపై ప్రత్యేక దృష్టిని సారిస్తా:ఎస్సై

విశాలాంధ్ర-ధర్మవరం: మండలంలోని గ్రామాలలో శాంతి భద్రతలపై దృష్టిని సారిస్తానని నూతన రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వీరు శనివారం ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఉన్న ఎస్ఐ నరేంద్ర రుద్దం మండలానికి బదిలీపై వెళ్లారు. అప్పటినుంచి ఎస్ఐ పోస్టు ఖాళీగా ఉండడంతో, స్టేషన్లో పలు ఇబ్బందులను ఎదుర్కొనేవారు. దీంతో ఉన్నతాధికారులు గుర్తించి, బత్తలపల్లి లో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు ధర్మవరం రూరల్ కు ఎస్సైగా బదిలీగా వేశారు. అనంతరం ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాలలో చట్టపరంగా జీవించేలా అన్ని చర్యలు తీసుకుంటానని, చట్టంపై అవగాహన ప్రజలకు కల్పిస్తానని తెలిపారు.

మొక్కలు నాటిన తెలుగు యువత నాయకులు

విశాలాంధ్ర-బుక్కపట్నం: ప్రతి ఒక్కరూ మొక్క నాటి, పర్యా వరణాన్ని కాపాడాలని తెలుగు యువత నాయకులు తెలిపారు. మండల కేంద్రంలో తెలుగు యువత నాయకులు ఆధ్వర్యంలో శనివారం చిన్నగమ్మ స్వామి గుడి, బైపాస్ రోడ్డు నందు శనివారం టేకు మొక్కలను నాటారు. సందర్భంగా తెలుగు యువత నాయకులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు సుధీర్, మంజునాథ్, రామంజి పాల్గొన్నారు.

చౌక ధాన్యపు డీలర్ల సంఘం ఎన్నిక..

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల చౌక ధాన్యపు డీలర్ల అధ్యక్షున్ని ఉపాధ్యక్షులను చౌక ధాన్య డీలర్లు ఎన్నుకున్నారు. మండలంలోని డీలర్లు శనివారం మాణిక్యం ఫంక్షన్ హాల్ వద్ద సమావేశాన్ని నిర్వహించి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా గుంటిపల్లి గ్రామానికి డీలర్ వెంకటేశును, ఉపాధ్యక్షునిగా కొత్తచెరువుకు చెందిన డ్రైవర్ కేసప్పను, ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ డీలర్ల సమస్యలను పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. మండలంలోని ప్రజలకు నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ చేస్తామన్నారు. జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, డీలర్లు సైకిల్ షాప్ బాబా, భాస్కర్, శివ, మాధవి, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

చేనేత చిప్పల చంద్రాయుడు జ్ఞాపకార్థం అనాథ ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శివానగర్ చేనేత ప్రముఖులు, 1977 గవర్నర్ అవార్డు గ్రహీత చిప్పల చంద్రాయుడు జ్ఞాపకార్థం శనివారం గొట్లూరు అనాధ ఆశ్రమంలో అన్నదానం చేశారు. అనంతరం చిప్పల చంద్రాయుడుకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సేవా గుణాన్ని అలవర్చుకోవాలని, అప్పుడే మానవతా విలువలు పెరుగుతాయని కుటుంబంలోని పెద్దలను గౌరవిస్తూ, తల్లిదండ్రులను ప్రేమతో పలకరించాల్సిన బాధ్యత కుటుంబంలోని బిడ్డల దేనిని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిప్పల రఘురామ్, చిప్పల గోపాల్, చిప్పల చక్రధర్, చిప్పల భరత్, మరియూ చిప్పల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. దాతలకు ఆశ్రమం ఫౌండర్ ఎల్.ప్రఫుల్ల చంద్ర కృతజ్ఞతలు తెలిపారు. అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ పట్టణంలోని 30 వార్డు కౌన్సిలర్ కనగానపల్లి రమాదేవి కుమార్తె కనగానపల్లి సింధు పుట్టినరోజు సందర్భంగా సోదరుడు వై ఎస్ ఆర్- రాష్ట్ర విద్యార్థి సంఘం నాయకులు వేముల అమర్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమంలో ఆపిల్ పండ్లు పంచి పెట్టారు. అనంతరం అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ అనాధాశ్రమంలో ఇటువంటి జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కనగానపల్లి హిమ బిందు, తేజ, చందు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు ప్రఫుల్ల చంద్ర దాతలకు కృతజ్ఞతలను తెలియజేశారు.

జాబ్ మేళా నిర్వహణలో 32 మంది ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన జాబ్ మేళాలో 32 మంది వివిధ కంపెనీలకు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ జేవి. సురేష్ బాబు, నైపుణ్యాభివృద్ధి ప్లేస్మెంట్ అధికారి కే. తేజ్ కుమార్, షిడాపు-డిపిటిఎమ్ నారాయణస్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకుల కొరకు ఈ జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఎంప్లాయిమెంట్, చిట్అప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాను నిర్వహించామని తెలిపారు. ఇందులో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లమా, డిగ్రీ, పీజీ పూర్తి చేసి 18 నుండి 35ఏళ్లలోపు ఉన్నవారు అందరూ పాల్గొనడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో ధర్మవరం నియోజకవర్గంలో జాబ్ మేళాను నిర్వహించుట మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ జాబ్ మేళాలో 59 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 32 మందిని వివిధ కంపెనీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ సిల్క్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది, సి డాప్ సిబ్బంది, ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్తోపాటు కళాశాల సిబ్బంది పాల్గొనడం జరిగిందని తెలిపారు.

రీ సర్వేను పగడ్బందీగా నిర్వహిస్తాం : తహశీల్దార్

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రీ సర్వేను ప్రభుత్వ ఆదేశాల మేరకు చట్టపరంగాపూర్తి చేస్తామని తాసిల్దార్ నటరాజ్ తెలిపారు. మండల పరిధిలోని తుమ్మలలో జరుగుతున్న రీ సర్వే గ్రామసభను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. అనంతరం రైతుల వద్ద రీ సర్వే అభ్యంతరాల దరఖాస్తులు స్వీకరించారు. తదుపరి ఈనెల 21న రావులచెరువు, 22న గోట్లురు, 23న దర్శనమలలో రీసర్వేపై గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు వారు తెలి పారు. రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ రమణ బాబు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ అంజలీదేవి, మండల సర్వేయర్ మంజులాదేవి, వీఆర్వో లు లక్ష్మీనరసమ్మ, నారాయణస్వామి, విలేజ్ సర్వేర్లు పాల్గొన్నారు.

నేడు ఉచిత రక్త నాళాల వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మాధవ నగర్ లోని సత్యసాయి భజన మందిరము నందు ఈనెల 21వ తేదీ ఆదివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉచిత రక్తనాళాల వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు సత్య సాయి భజన మందిరం నిర్వాహకులు తెలిపారు. వాస్కులర్ హాస్పిటల్-హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ శిబిరమును నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరంలో ఉబ్బినా, మెలి తిరిగిన నరాలు, స్పైడర్ సిరలు, కాళ్ళ లో రక్తం సరఫరా లేకపోవడం, కాలు లేదా పాదాలవాపు, లాంటి సమస్యలకు మెరుగైన వైద్య చికిత్సలను నిర్వహించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9100560216, 7337321806, 990876054లను సంప్రదించాలని తెలిపారు.

రీ సర్వేపై గ్రామసభ...

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని వెంకటరెడ్డి పల్లి, వాసువపురం నందు శనివారం తహశీల్దార్ శ్రీధర్ ఆధ్వర్యంలో రీ సర్వేపై గ్రామసభలు నిర్వహించి ప్రజలకు సర్వేపై అవగాహన కల్పించారు. గతంలో సర్వే చేసిన భూములకు ఎలాంటి ఇబ్బందులు కలిగితే సమస్యను రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 20, అక్టోబర్ 2024

అమ్మాయా, అబ్బాయా, అని అడగడం.. చెప్పడం నేరమే!

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాస్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశస్త్ర డాక్టర్ బి దేవి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో జిల్లా వైదొరక శాఖ ఛాంబర్ నందు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రైవేటు స్కానింగ్ సెంటర్లో గర్భస లింగ నిర్ధారణ జరిగినట్లయితే చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఇందుకు ఎటువంటి వారైనా శిక్ష తప్పదని హెచ్చరించారు. అంతేకాకుండా ప్రతి స్కానింగ్ సెంటర్ నందు అమ్మాయా, అబ్బాయా, అని అడగ రాదని, చెప్పరాదని, చట్టరీత్యా నేరం అనే స్లోగన్‌తో ఫ్లెక్సీ హాస్పిటల్‌కు వచ్చే వారికి కనిపించే విధంగా ప్రదర్శించాలని, ఏర్పాటు చేయాలన్నారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రత్యేకమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యంగా ఆయా గ్రామాల పెద్దలు స్వచ్ఛంద సంస్థలు వారి సహకారము, సమన్వయంతో ఆశాలు ఏ ఎన్ ఎం లు అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు ప్రత్యేకమైన పోస్టర్లు కరపత్రాలు తయారుచేసి అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ప్రదర్శించాలని తెలిపారు. ఆర్డిటి సంస్థ డాక్టర్ దుర్గేష్ మాట్లాడుతూ సమాజంలో లింగ నిష్పత్తి అసమానతలను తొలగించడం కోసం నిరంతరం అవగాహన కార్యక్రమాలను అన్ని శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు. డాక్టర్ శ్రీదేవి పిడిఎఫ్ మాట్లాడుతూ... బాల్య వివాహాలు నిరోధించుటకు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు అరికట్టుటకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని వైద్య ఆరోగ్యశాఖ మరియు ఇతర శాఖల సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు. అడ్వైస్ రీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ముఖ్యంగా అవగాహన కలిగించే పోస్టర్లు ఫ్లెక్సీలు కోర్టు నందు బ్యాంకు నందు ఎమ్మార్వో ఆఫీస్ నందు ప్రజలు గుమి గూడే ప్రాంతాలైన బస్టాండ్లు, బ్యాంక్ లు, కోర్టులు, ఎమ్మార్వో ఆఫీస్లు, ఎండిఓ ఆఫీస్ లో ప్రదర్శించాలని లేదా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ యుగంధర్, డాక్టర్ సుజాత, డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ రవి శంకర్, డాక్టర్ అనుపమ జేమ్స్ జిజిహెచ్ నుంచి శ్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ రేణుక చిన్నపిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ రవికుమార్, పాతాలజిస్టు లక్ష్మీదేవి పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ హరినాథ్ రెడ్డి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గురుమూర్తి, డెమో త్యాగరాజు, గంగాధర్ ఆరోగ్య విద్యా బోధకులు వేణు, షఫీ, విజయ్, వెంకటేష్, కిరణ్ మరియు లీగల్ అడ్వైజర్ ఆషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర-రొళ్ల: గ్రామీణ ప్రాంతాల్లో ఒంటరి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్పెయిన్ దేశస్తుల బృందం సభ్యులు తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం సుమారు 30 మందికిపైగా స్పెయిన్ దేశస్థుల బృందం సభ్యులు పర్యటించారు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఒంటరి మహిళలకు ఆర్‌డిటి ద్వారా అందించిన సహాయ సహకారం పొందిన లక్ష్మమ్మ అమ్మజక్క తదితర మహిళలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెయిన్ దేశస్తుల బృందం సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని ఉన్నత చదువులు చదివించి మంచి భవిష్యత్తు అందించాలన్నారు. అదేవిధంగా నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీగా అభివృద్ధి కోసం ఆర్డిటి చేయూతని ఇస్తుందని తెలిపారు. పేద పిల్లల విద్యాభివృద్ధికి ఆర్డిటి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు అనంతరం ఆర్డిటి ద్వారా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గదులను వారు పరిశీలించారు తర్వాత రొళ్ల శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఆర్‌డి మల్లికార్జున, ఏటిఎల్ ఓబులేసు స్పెయిన్ బృందం సభ్యులు ఆర్డిటి సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

మైలవరం ఖాది సంస్థ ఆధ్వర్యంలో ఖాది మహోత్సవం

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల కేంద్రంలోని మైలవరం ఖాదీ సిల్క్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సెక్రటరీ కుండా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్థానిక ప్యారడైజ్ హైస్కూల్ విద్యార్థులచే ఖాదీ మహో త్సవ యాత్రను విద్యార్థులు ప్లకార్డులు చేత పట్టుకుని ఖాదీ ఫర్ నేషన్ ఖాది ఫర్ ఫ్యాషన్, బీ వోకల్ ఫర్ లోకల్, ఆత్మ నిర్భర్ భారత్ అంటూ నినాదాలు చేస్తూ శనివారం పలు కాలనీల గుండా ర్యాలీ నిర్వహిం చారు. మైలవరం సంస్థ సెక్రెటరీ కుండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఖాదీ వస్త్రాలను ప్రతి ఒక్కరూ ధరించాలని, దేశవ్యాప్తంగా ఖాదీ ఉత్పత్తులను అభివృద్ధి చేసుకుందా మని పిలుపునిచ్చారు. పాఠశాల అడ్మినిస్ట్రేటర్ సంజీవ నాయుడు, ఖాదీ సంస్థ సభ్యులు, శ్రీరామ గ్రూప్స్ అధినేత రామిరెడ్డి, చింతా ఓబుల కొండయ్య, చారు గుండ్ల చెన్నప్ప, చింతా వెంకటయ్య, కాల్వ శ్రీనివాసులు, కాల్వ పునీత్ కుమార్, మురళి, హేమాద్రి, శివప్రసాద్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రీ సర్వే జరిగిన గ్రామాల్లో భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యమని తహసిల్దార్ మునివేలు తెలిపారు. శనివారం మండలంలోని ఉద్దేహాళ్, దేవగిరి గ్రామాల్లో కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూసర్వేలో సమస్యలను రైతులు అర్జీల రూపంలో అందించగా భూవ్యత్యాసాలు, జాయింట్ ఎల్పిఎం సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సర్వే డీపీ నాయక్, మండల సర్వేయర్ రవితేజ, వీఆర్వోలు యుగంధర్ పాల్గొన్నారు.

భాజయపాళ్యం గ్రామంలో దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని భాజయపాళ్యం గ్రామంలో గత కొద్ది సంవత్సరాలుగా నీటి సమస్యతో గ్రామ ప్రజలు బాధపడుతూ ఉండేవారు ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ ప్రకారం శనివారం గ్రామంలో బోరు వేయించారు దీంతో పుష్కలంగా నీరు లభించాయి గ్రామ ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేసి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ దాసిరెడ్డి,మాజీ ఎంపీపీ కిష్టప్ప,మురళి స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ యోగానంద, క్లస్టర్ ఇంచార్జ్ భరత్, ఆర్‌టిజిఎస్ కో-ఆర్డినేటర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన మాజీ సర్పంచ్

విశాలాంధ్ర-గుడిబండ: మండల పరిధిలోని జమ్మలబండ పంచాయతీలో రామయ్యన హట్టి గ్రామంలో సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనాథ్ ,మూర్తి, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, బూది పల్లి జయరామప్ప, వైస్ సర్పంచ్ నాగేంద్రప్ప, తెదేపా నాయకులు భీమేష్, దొడ్డి రప్ప, తిప్పేస్వామి, శివన్న, ఈరన్న, గోపాల్, కృష్ణ, డిల్లర్ సిదేష్, యూనిట్ ఇంఛార్జులు, ఉపాధి హామీ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్లు తిమ్మారెడ్డి, రమేష్, పంచాయితీ కార్యదర్శి రాజప్ప పాల్గొన్నారు.

విగ్రహా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని దుద్దేబండ గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంకు పాల్గొని వాల్మీకి విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త కేవి ఉషాశ్రీచరణ్ ,మాజీ వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్, రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షులు పొగాకు రామచంద్ర, కన్వీనర్ సుధాకర్ రెడ్డి, బోయ నరసింహులు, సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, కొండల రాయుడు, వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మండలంలో పర్యటించిన మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధన్ మోహన్ రెడ్డి తండ్రి కీర్తిశేషులు కోర్టు వెంకటొడ్డి వైకుంఠ సమారాధన కార్యక్రమంలో పాల్గొని వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసిన మాజీ మంత్రి,శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం సమ న్వయకర్త కేవి ఉషాశ్రీచరణ్ నివాళులర్పించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన అనంతరం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న గోరంట్ల పట్టణ పరిధిలోని వైసీపీ నాయకులు ఓబులరెడ్డి భార్యను పరామర్శించిన అనంతరం ఇటీవల గోరంట్ల పట్టణంలోని వైసీపీ నాయకులు శివారెడ్డికి రోడ్డు ప్రమాదం జరగడంతో గాయపడటంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శిం చారు. మండల పరిధిలోని శెట్టి చిన్నయ్యపల్లి గ్రామంలో నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయ సోము వారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం ఇన్ చార్జ్ కేవి ఉషాశ్రీచరణ్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని . గడ్డంతాండా గ్రామంలో జరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వినోద్ కుమార్ నాయక్, ఉమాభాయి వివాహవేడుకలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్,సర్పంచ్ ప్రమీల ముసలి రెడ్డి,మండల కన్వీనర్ వీర నారాయణరెడ్డి,పట్టణ కన్వీనర్ మేదర శంకర, మండల అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ల్యాబ్, రికార్డుల పరిశీలన

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి ల్యాబ్ ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ల్యాబ్ టెక్నీషియన్‌కు తగు సూచనలు జాగ్రత్తలు తెలియజేశారు. మండల పరిధిలోని రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేములపాడు పంచాయతీ పరిధిలోని కొట్టాలపల్లి గ్రామంలో మలేరియా డెంగ్యూపై తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ షబ్బీర్ ఏఎన్ఎం విజయలక్ష్మి ఎమ్మె ఎల్ హెచ్ పి శివచంద్ర కుమారి ఆశా కార్యకర్త సువర్ణ పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర-ఉరవకొండ : మండలం పెన్నాహెూ బిలం గ్రామం పొలంలో కె.రామకృష్ణ రైతు వేరుశనగ పొలంలో శనివారం వేరుశనగ పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శుభకర్ మాట్లాడుతూ వేరుశనగ పొలంలో 5.5 ఎకరాల విస్తీర్ణంలో 1.650 కేజీల దిగిబడి వచ్చిందని తెలిపారు. ఏఎస్ఓతోపాటు ఆర్ఎస్‌కె సిబ్బంది చిక్కన్న, గ్రామ రైతులు నరసింహులు, కుల్లాయప్ప, ఆదినారాయణ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై అధికారులతో మంత్రి సమీక్ష

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాల్లో నెలకొన్న తాగునీటి సమస్యపై శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అనంతపురంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తాగునీటి సరఫరాలో ఎక్కడ కూడా అలసత్వం వహించ రాదని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ జిల్లా అధికారి మురళీధర్ రావు, డిఈ సఫ్రీన్, ఉరవకొండ, వజ్రకరూరు, కూడేరు, బెలుగుప్ప, విడపనకల్లు మండలాల ఏఈలు పాల్గొన్నారు.

డెంగ్యూకు నివారణే.. ఉత్తమ రక్షణ

విశాలాంధ్ర- బొమ్మనహాల్ : మండలంలోని కొలగనహళ్లి గ్రామంలో వర్షాలు ఎక్కువగా కురుస్తుండటం వల్ల ముందుస్తు జాగ్రత్తగా శనివారం సీజనల్ వ్యాధులైనా జలుబు దగ్గు మలేరియా డెంగ్యూ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని, డయేరియా, నిమోనియా రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించడం జరిగింది.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చిన్న పిల్లలు,వృద్ధులు వర్షానికి తడవకూడదని ,ఇంటిలో వెచ్చగా ఉండాలని, నీరు కాచి చల్లార్చి తాగాలని, డ్రై డే పాటించాలని, దోమతెరలు వాడాలన్నారు. బహిరంగ మల విసర్జనకు వెళ్లి పాము, తెలు కాటుకు గురికాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి బాలాజి, ఆరోగ్య కార్యకర్త వెంకటరమణ, ఆశలు గిరిజ, నాగమణి పాల్గొన్నారు.

సమస్య ఉంటే అర్జీ ఇవ్వండి

విశాలాంధ్ర-పామిడి : రీ సర్వే గ్రామ సభలలో భాగంగా పామిడి మండలం పరిధిలోని అప్పాజీపేట, దేవరపల్లి గ్రామాలో గ్రామ సభను నిర్వహించే అర్జీలు స్వీకరించారు ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రీధర్ మూర్తి మాట్లాడుతూ సర్వేలో తప్పులు జరిగి ఉంటే గ్రామసభల్లో ప్రజలు ఆర్జీలు ఇవ్వాలని, మండలంలో రీ సర్వే జరిగిన గ్రామ ములయందు ఏవైనా తప్పులు జరిగి ఉంటే గ్రామసభల యందు ఆర్జీలు ఇచ్చుకొని సమస్యలను పరిష్కరించ ఎకోవాల్సిందిగా గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిటీ విజయ్, మండల సర్వేయర్ మురళి, విఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు టిడిపి నాయకులుముసలి రెడ్డి, పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నాహెూబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయ మానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వ హించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో సాకే రమేష్ బాబు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పల్లె పండుగలో పాల్గొనడం ఆనందమే..

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రంలో అభివృద్ధి కోసం గత ఐదేళ్లుగా ఎదురైన ప్రతికూలతలు ఇప్పుడు అధిగమిస్తున్నాయని టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గం లోని బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామంలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన మంత్రి సత్యకుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో రోడ్ల స్థితి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక మార్పులు వస్తున్నాయని తెలిపారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ఏపీ మాత్రమే పల్లె పండుగలు నిర్వహించడం ప్రత్యేకమన్నారు. ఇది గ్రామాలకు నిజమైన పండుగగా మారిందని వెల్లడించారు. ఇక్కడి ప్రజలు తనను గెలిపించి, అభివృద్ధి చేసేందుకు ఆయన పాటిస్తున్న సంకల్పం గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎలాంటి అడ్డంకులు లేవని మంత్రి అభిప్రాయపడ్డారు.

ఘనంగా మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-పెనుకొండ : మండల పరిధిలోని దుద్దేబండ గ్రామం నందు వాల్మీకి సేవా సంఘం నాయకులు రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పురోహితులు వేదమంత్రాలు అగ్ని గుండాలు ఏర్పాటు చేసుకుని పెద్ద ఎత్తున పూజలు నిర్వహించి, విగ్రహావిష్కరణ చేసి వాల్మీకి విగ్రహాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. మహిళలు జ్యోతులు, పూజలు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర రావు, పార్టీ నాయకులు చిన్న వెంకటరాముడు, జయరాం రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీరామ్ యాదవ్, శ్రీనివాసులు, కన్వీనర్ సిద్దయ్య, నాగమూర్తి, సూర్యనారాయణ, మాధవనాయుడు, రమణమ్మ, నరహరి, చంద్రశేఖర్, కార్యకర్తలు వాల్మీకి కులస్తులు పాల్గొన్నారు కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ శాలువాలు, మెమొంటోలతో సత్కరించారు.

భాదిత కుంటుంబ వివరాలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం : తహశీల్దార్

విశాలాంధ్ర-కదిరి: మూడు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలో పది ఇళ్లు పాక్షికంగా ఇండ్లు పడిపోగా ఒక ఇల్లు పూర్తిగా నేల మట్టమైనట్లు తహశీల్దార్ మురళీకృష్ణ తెలిపారు. కదిరి అర్బన్ పరిధిలో 8వ వార్డుకు చెందిన జి.శ్రీనివాసులు ఇల్లు పూర్తిగా కూలిపోగా, అదే వార్డుకు చెందిన బదుగుల కృష్ణ, కదిరి కుంట్లపల్లెకు చెందిన రజినీ రెడ్డి, వెంకటనారాయణ, సున్నపుగుట్ట తండాలోని శ్రీనివాస్ నాయక్, వెంకటేష్ నాయక్, నీలకంఠ, కాలసముద్రానికి చెందిన పక్కీ రప్ప,ఏటిగట్టు తండాకు చెందిన బాలాజీ నాయక్ రమేష్ నాయక్‌ల ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని వీరి వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని తహశీల్దార్ తెలిపారు.

బాలికల హాస్టల్‌లను తనిఖీ చేసిన జడ్జీలు

విశాలాంధ్ర-పెనుకొండ: హైకోర్టు వారి ఉత్తర్వులు మేరకు టి.వాసుదేవన్, చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సమితి పెనుకొండ, వారు పెనుకొండలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, గోరంట్ల, బాలికల హాస్టల్‌లను శనివారం జడ్జిలు ఆకస్మికంగా తనిఖీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో పెనుకొండ సీనియర్ సివిల్ జడ్జ్ టి.వాసుదేవన్ పిల్లల హాస్టల్ యందు ఉన్న వంటగదులను, వసతి గదులను, బాత్రూంలను పరిశీలించార జడ్జి హాస్టల్ యందు ఉన్న వార్డెన్లతో మాట్లాడుతూ గవర్నమెంట్ వారి నుండి పిల్లలకు అందవలసిన సంక్షేమాలు అన్ని అందుతున్నాయ లేదా అని వార్డెన్లను అడిగి తెలుసుకోవడమైంది. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఒక అర్జీ రూపంలో పెనుకొండ కోర్టు యందు ఉన్న మండల న్యాయ సేవా సమితి యందు ఫిర్యాదు చేసిన తక్షణమే సహాయక చర్యలు తీసుకుందుమని తెలిపారు. ఈ కార్యక్రమానికి టీచర్లు మరియు కోర్టు స్టాఫ్ పాల్గొనడం జరిగినది.

కోర్టు పరిశుభ్రత కోసం స్వచ్ఛత చేపట్టాం

విశాలాంధ్ర-పుట్టపర్తి: కోర్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛత సేవాకార్యక్రమం చేపట్టినట్లు పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి కె.రాకేష్ అన్నారు. శనివారం పుట్టపర్తి కోర్టు పరిసరాలను సిబ్బందితో కలసి శుభ్రం చేసారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రతి నెల మూడవ శనివారం కోర్టు పరిసరాల శుభ్రత కోసం స్వచ్ఛత సేవా కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలను జారీ చేసిందన్నారు. యిందులో భాగంగా కోర్టు పరిసరాలతో పాటు కార్యాలయపు ఆవణను శుభ్రం చేసినట్లు ఆయన వెల్లడించారు. పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

విశాలాంధ్ర-గోరంట్ల: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అదేవిధంగా ప్రభుత్వం ద్వారా అందిస్తున్న మౌలిక వసతులు సౌకర్యాలను కల్పించాలని సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్ సూచించారు. ఈ సందర్భంగా హైకోర్టు ఉత్తర్వుల మేరకు చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సమితి పెనుకొండ ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, పెనుకొండ టి. వాసుదేవన్ గోరంట్ల పట్టణంలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ కార్యక్రమంలో పెనుకొండ సీనియర్ సివిల్ జడ్జ్ టి.వాసుదేవన్ పిల్లల హాస్టల్ యందు ఉన్న వంటగదులను, వసతి గదులను, బాత్రూంలను పరిశీలించారు. జడ్జి హాస్టల్ యందు ఉన్న వార్డెన్లతో మాట్లాడుతూ గవర్నమెంట్ వారి నుండి పిల్లలకు అందవలసిన సంక్షేమాలు అన్ని అందుతున్నాయ లేదా అని వార్డెన్లను అడిగి తెలుసుకోవమైంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు : చైర్ పర్సన్

విశాలాంధ్ర-అనంతపురం: నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్‌ఓ కొండయ్య, జిల్లా పరిషత్ ఇంచార్జ్ సీఈవో వెంకటసుబ్బయ్య, ఉమ్మడి జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఖచ్చితంగా ప్రోటోకాల్ పాటించేలా అధికారులకు సూచనలు ఇవ్వాలన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో ఉన్న చెరువులను హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలతో నింపాలని, ముఖ్యంగా కొత్తచెరువు, బుక్కపట్నం మండలంలోని అన్ని చెరువులకు నీరు ఇవ్వాలని జిల్లా ఇరిగేషన్ అధికారులను కోరారు. హంద్రీనీవా కాలువ చాలాపరంగా పనులు చేపట్టాలని కోరారు.

అభివృద్ధి చేయడానికే పల్లె పండుగ వారోత్సవాలు

విశాలాంధ్ర - అగళి : పల్లె పండుగ' కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అగళి మండల టీడీపీ అధ్యక్షులు కుమారస్వామి అన్నారు. శనివారం ఇనగలూరు గ్రామ పంచాయతీ లో కూటమి ప్రభుత్వం నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి నిధులతో ఇనగలూరు గ్రామంలోని ఎస్సి కాలనీ, తొణసనపల్లి గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణానికి భూమిపూజ చేశారు. పశువుల షెడ్లు, బౌండరీ ట్రెంచ్, ఫారంఫండ్ వంటి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ గ్రామాబివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు అందులో భాగంగానే పల్లె పండుగ వారోత్సవాలు జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ పనులను మూడు నెలల్లో పూర్తి చేసి అనంతరం ప్రారంభోత్సవం చేయాలనేది కూటమి ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కుమారస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, ఏపిఓ శివన్న, బీసీ సెల్ ఉపాధ్యక్షులు నందకుమార్, మాజీ ఎంపీపీ నరసింహప్ప, నాగరాజు, సన్నప్ప, కృష్ణప్ప, నరసింహప్ప, తిప్పేస్వామి, వీరక్యాత

సంక్షేమ పథకాలు తిరిగి అమలు చేయాలి

విశాలాంధ్ర-శింగనమల: ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కోసం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా కలసికట్టుగా ఐక్యంగా ఉద్యమిద్దామని, ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కుల్లాయప్ప మీడియా సమావేశంలో మాట్లడుతూ గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఎస్సీ, ఎస్టీ హక్కులు, దళితులు అభివృద్ధి చెందడానికి ఉన్న 27 సంక్షేమ పథకాలు రద్దు చేయడం జరిగిందని, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు, చట్టం ద్వారా గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వైసిపి ప్రభుత్వం నిర్ధాక్షణంగా రద్దు చేసి దళితులకు అన్యాయం చేసిందని, ప్రభుత్వ కొలువులలో ఉన్న దళిత మంత్రులు, ఎంఎల్ఏ లు, కూడా దీనిని ఖండించకపోవడం దురదృష్టకరమన్నారు, వీరంతా దళిత జాతి ద్రోహులేనని, అదే తరహాలో ప్రస్తుత కూటమీ ప్రభుత్వం వెళ్లకుండా దళితుల అభివృద్ధి కోసం 27 సంక్షేమ పథకాలు తిరిగి అమలు చేయాలనిడిమాండ్ చేశారు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదని,మనకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు శాశ్వతమన్నారు. హక్కులను కాపాడుకుం దామని, ఎవరికి నచ్చిన పార్టీకి వారు మద్దతు ఇస్తూ పోతే రాబోయే రోజుల్లో మన పిల్లలకు మన జాతికి రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు కనుమరుగవుతాయన్నారు. దళితుల సంక్షేమ పథకాల కోసం, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కుల కోసం, ఐక్యంగా పోరాడి, పరిరక్షించుకుందామన్నారు.

మానవ అక్రమ రవాణాపై నిశ్శబ్ద నడక

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానివక గాంధీ విగ్రహం నుంచి శనివారం సమత గ్రామీణ విద్య, అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శాంతినికేతన్ మరియు ప్రగతి స్కూల్ పిల్లలతో కలసి ఈ కార్యక్రమాన్ని అంతర్జాతీయ ఎన్జీవో పాస్ట్ ఆస్ట్రేలియా వారు మూమెంట్ ఆఫ్ ఇండియా ముంబై వారి సహకారంతో గ్రీన్ జ్యోతి సొసైటీ మదనపల్లి వారి సౌజన్యంతో దేశ స్థాయిలో జరుగుతున్న అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న మానవ అక్రమ రవాణా పై నిశ్శబ్ద ర్యాలీని గాంధీ సర్కిల్ నుంచి పట్టణ పురవీధుల గుండా స్కూల్ విద్యార్థులతో కలిసి నిశ్శబ్ద నడకను చేసి ప్రజలను మేల్కొల్పడానికి ఈ కార్యక్రమం చేపడుతున్నామని, ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అవయవాల దోపిడి లైంగిక శ్రమ బలవంతపు వివాహేలు, గృహ ధ్యానముతో సహా వివిధ రకాల ఆధునిక బానిసత్వం లో చిక్కుకొని ఉన్నందున వారిని ప్రపంచవ్యాప్తంగా ప్రతి 150 మందిలో ఒకరు బానిసలుగా ఉన్నారని మానవ అక్రమ రవాణా లేని సమాజాన్ని మనమందరం చూడాలనుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ రాఘవన్ ,ఎస్ఐ వెంకటేశ్వర్లు, సమతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి, ఇతర సమతా సిబ్బంది పాల్గొన్నారు.